# తెలుగుదేశం పార్టీ అయిదు స్థానాలు గెలవడం ... చారిత్రత్మకం గెలుపు

**తెలంగాణ వీనా / ఉప్పల్**



ఆంధ్రప్రదేశ్ లో గ్రాడ్యుయేట్ యం. ల్. సి ఎన్నికలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలవడం ఒక చరిత్రత్మామని తెలంగాణ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్.హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో నీ ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ లో సైతం కూటమి అభ్యర్థులను బరిలోకి దిగిన వారు గెలవడం ద్వారా నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై పాలన పై ఏక పక్షంగా గ్రాడ్యుయేట్ వారు చదువుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులు టీచర్స్ చంద్రబాబు నాయుడు పై అపోహలు తొలగి పోవడానికి ఈ ఎన్నికలు ఒక చక్కటి ఉదాహరణ అని జె దశరథ్ అన్నారు ఏకంగా ఐదు యం.ల్. సి స్థానాలను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ఈసందర్భంగా దశరథ్ ధన్యవాదాలుతెలిపారు

# హరీష్ రావ్ తప్పుడు ఆరోపణలు మానుకో.

## నీటి పారుదల శాఖ మంత్రి,ఉత్తమ్ గాంధీ భవన్ చిట్ చాట్..

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఖరీఫ్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటె ఎక్కువ వరి తెలంగాణ లో పండిందని, రబీ లో 56 లక్షల ఎకరాల పైగానే సాగు జరుగుతుందని,రబీ యాక్షన్ ప్లాన్ ప్రకటన చేసాం.. ముందు ఇచ్చిన సమాచారం ప్రకారమే నీళ్లు ఇస్తున్నాంమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తక్కువ నీటి ని సమర్ధవంతంగా ఉపయోగిస్తున్నామని,కృష్ణా ,గోదావరి జలాల్లో బిఆర్ఎస్ చేసిన పొరపాటు వల్ల రైతులకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు.ఏపీ కి దారాదత్తంగా నీటి ని బిఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టిందన్నారు.కృష్ణ నదీ జలాల్లో 512 టీఎంసీలు ఇవ్వాలని బిఆర్ఎస్ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చింది.కాంగ్రెస్ అధికారంలో వచ్చాక రూల్స్ మార్చాలని ఓత్తిడి తెచ్చామన్నారు.గోదావరి జలాల్లో పాపం అంతా బిఆర్ఎస్ దే..తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టకపోవడమే అత్యంత నష్టదాయకం.గోదావరి బేసిన్ లో వాటర్ క్రైసిస్ అంతా బిఆర్ఎస్ పాపమే.అన్నారు మేడిగడ్డ దగ్గర ప్రమాద రక్షణ చర్యలు చేపట్టకపోతే..ఊళ్ళు కొట్టుకుపోతాయని ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.హరీష్ రావు తప్పుడు ఆరోపణలు మానుకో. ఆంధ్ర ప్రదేశ్ కంటె ఎక్కువ వరి తెలంగాణ లో పండింది.రబీ లో 56 లక్షల ఎకరాల పైగానే సాగు జరుగుతుంది.రబీ యాక్షన్ ప్లాన్ ప్రకటన చేసాం.. ముందు ఇచ్చిన సమాచారం ప్రకారమే నీళ్లు ఇస్తున్నామన్నారు.



# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు నిజం కావు. ..

## ఆయన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం.

## సి డబ్లు. సి సభ్యులు వంశీ చంద్ రెడ్డి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

నా ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమేనని, సీ డబ్ల్యూ సీ సభ్యులు వంశీ చందరెడ్డి ఆరోపించారు.నేను మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్టానం నిర్ణయం,నా గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు ఎంతో శ్రమించారన్నారు. గాంధీ భవన్ లో అనుబంధ సంఘాల సమావేశం టి పి సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జసరిగింది. ముఖ్య అతిధి గా ఏ ఐ సీ సీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్బంగా వంశీ చందరెడ్డి మాట్లాడుతూ

బిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలలో భాగంగానే మహబూబ్ నగర్ లో బీజేపీ గెలిచిందన్నారు.కవిత జైల్లో ఉండడంతో ఆమెను బయటకు తెచ్చేందుకు బిఆర్ఎస్, బీజేపీకి అమ్ముడుపోయిందన్నారు.గతంలో కేసీఆర్ లాంటి వాళ్ళు ఎంపీ గా పని చేసిన మహబూబ్ నగర్ లో సిట్టింగ్ బిఆర్ఎస్ సీట్లో బిఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీ కి మద్దతు ఇచ్చిందన్నారు.ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరు నా గెలుపు కోసం సమిష్ట కృషి చేశారని వంశీచంద్ రెడ్డి వివరించారు.



# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి-ప్రసన్న బోల్లు,

**తెలంగాణ వీణ/తార్నాక:**

నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్లు, ప్రధాన కార్యదర్శి అనంతోజు రక్షిత తెలియజేశారు. ఈ మేరకు బుధవారం తార్నాకలోని ఐనోన్ చర్చి హాల్లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 8న మల్కాజిగిరి జ్యోతినగర్ కమ్యునిటీ హాల్లో నిర్వహించనున్న మహిళా దినోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి మహిళా ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. క్రిస్టియానిటీలో మహిళకు సముచితమైన గౌరవం ప్రాధాన్యత ఇవ్వబడిందనే సత్యాన్ని





ప్రజలందరూ గ్రహించాలనీ కోరారు. అందుకే ఎన్సిసిలో మహిళా ప్రాతినిధ్యం 33 శాతం కల్పించినట్లు పేర్కొన్నారు.ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమంలో ప్రతిభావంతులైన మహిళామణులకు ఆవార్డులను అందజేస్తామన్నారు.క్రైస్తవులపై పెరుగుతున్న దాడుల సంస్కృతిని అడ్డుకునేందుకు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వివరించారు. అభివృద్ధిని కోరుకునే వారంగా సమాజంలో వినూత్నమైన మార్పు కోసం ఎన్సిసి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి తెలంగాణ రీజినల్ కోఆర్డినేటర్ టి. ప్రియా తిమోతి, బి, కుమారి, మంజులత, రిబ్కా శ్యామ్ నథాని, ఎస్తేర్ రాణి, ఎలిజబెత్ దార్ల, జె ఫ్లోరెన్స్, ప్రేయర్ వింగ్ వైస్ ప్రసిడెంట్ మిర్యామ్, లావణ్య, ప్రేయర్ వింగ్ వర్కింగ్ ప్రసిడెంట్ పి రోజమ్మ, ప్రేయర్ వింగ్ ప్రసిడెంట్ వి మేరీ గ్రేస్, యూత్ ప్రసిడెంట్ పద్మా పల్లవి తదితరులున్నారు.

# అమెరికాలో మరో తెలుగు విద్యార్థి బలి

## దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్

**రంగారెడ్డి,మార్చి5(తెలంగాణ వీణ):**

ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు.




# ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం.. ఈటల రాజేందర్

**తెలంగాణ వీణ/నాచారం:**

యూనియన్ బ్యాంక్ రీజనల్ ఆఫీసు, నాచారం లో ఎంఎస్ఎంఈ క్యాంప్ కి హాజరై లోన్ యూనిట్లను అందించిన ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ..నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బ్యాంకర్లతో లోన్లు ఎక్కువ ఇవ్వాలని ఎప్పుడు గొడవ పడేవాన్ని.బ్యాంకుల రిఫార్మ్స్ వల్ల బ్యాంకర్ల చేతులు కట్టేసారు. మోడీ గారు వచ్చాక మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా స్లోగన్ కావొద్దు నిజం కావాలని కృషి చేస్తున్నారు. భారత్ నంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేదాసంపత్తికి కొడవలేని దేశం మనది. ప్రపంచం అంతా నిరుద్యోగ సమస్య ఉంది. దీనిని తీర్చడానికి నాలుగు లక్షల కోట్లు బడ్జెట్ లో పెట్టిన వారు మన ప్రధాని నరేంద్ర మోడీ. ఆయన స్ఫూర్తి అర్థం చేసుకొని ఎక్కువ మంది యువతకు లోన్లు ఇవ్వండి.బ్యాంకర్లు నియమనిబంధనలు పేరుతో రుణాలు మంజూరు చేయడంలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని.. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి అందించాము.మల్కాజిగిరి పార్ల మెంటు కొత్తగా ఏర్పడ్డ ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్ ఎక్కువ.దేశంలో ఉపాధి వెతుక్కుని వచ్చిన వారిని అక్కున చేర్చుకున్న గడ్డ.బ్యాంకుల్లో కంప్యూటీకరణ పెరిగిన తరువాత మ్యాన్ పవర్ తగ్గింది, ఫీల్డ్ ఆఫీసర్స్ సంఖ్య తగ్గి లోన్లు ఇచ్చే ప్రక్రియ తగ్గింది. బ్యాంకర్లు ఉద్యోగుల సంఖ్యను పెంచండి. లోన్లు ఎక్కువ ఇవ్వండి.సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి కానీ దానివల్ల ఉపాధి పోకూడదు. అప్రైసల్ ప్రపోజల్స్, బ్యాలన్స్ షీట్ల కంటే ఇంటెన్షన్ ముఖ్యం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్ అని చెప్పుకున్న అమెరికాలో ఏం జరుగుతుందో చూస్తున్నాం.అందుకే ఉన్న కంపెనీలను కాపాడుకుందాం.స్టార్ట్ అప్ లకు మద్దతు ఇవ్వాలని బ్యాంకర్లను కోరుతున్నాం. ప్రభుత్వం ఎంత చేసిన మీలాంటి వారి



మద్దతులేనిది నిరుద్యోగసమస్య తీరదు. ఎంఎస్ఎంఈ యూనిట్ల సంఖ్యను పెంచండి. మూడవ అర్షిక వ్యవస్థగా భారత్ ఎదగాలంటే మీ అందరి సహకారం కావాలి. సంపద సృష్టిలో భాగస్వామ్యం అవ్వండి. మోడీగారి వయసు 75 ఏళ్లు.. యువకునిగా పని చేస్తున్నారు. ఒకప్పుడు ఆహారధాన్యాలు దిగుమతి చేసుకున్న మనం, ఇప్పుడు ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగినం అంటే అది మోడీ కృషి వల్లనే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



